త్రిభుజం

— శ్రీ లింగరాజు రామచంద్రయోగి

"శశిరేఖ బాగుంటుందిగదూ" అడిగాడు వి. వి. తాను అప్పుడే బస్ దిగిన శశిరేఖ వంక చూస్తూ.

"ఊ". అన్నా ఆమె వంక చూస్తూ యథా బాగుంగా.

"శశిరేఖ బాగా బాగుంటుంది" అన్నాను దృష్టి నింకా అటే నిలిపి.

"ఊ" అన్నా చూపు మరల్చుకుంటూ నెమ్మదిగా.

"వెరీ బ్యూటిఫుల్" వెళ్ళి పోతూన్న ఆమెను చూస్తూ అన్నాడు వి. వి. రావు తనలో తనే ఏదో కొంటుస్తూన్నట్లు.

"మిస్టర్ రావ్, నువ్వు నా ఫ్రెండంటావని చెప్పి" నని చెప్పి వచ్చేశాను.

పాపం అతను ఇంకా అక్కడే నిలబడి చూస్తున్నాడు ఆమె వెళ్ళిన వైపే.

ఈ వి. వి. రావు నాకు బాగా పరిచయం. కలిసి కాలేజీలో చదువుకున్నాము. అదనికి, నాకు రైల్లో పరిచయమయింది.

✦ ✦ ✦

పెట్టె, బెడ్డింగు లోపల పట్టించి, పోర్టరుకు డబ్బిచ్చి పంపేసి స్థలం ఎక్కడ దొరుకుతుందా అని పరిశీలనగా చూస్తున్నాను. ఒక స్టూడెంటు కూర్చునే చోట బెడ్డింగు పరచి ఉంచటం కనబడింది. వెంటనే వెళ్ళి ఆయన ప్రక్క కొంచెం జరిపి అక్కడ కూలబడ్డాను, కర్చీఫుతో ముఖం తుడుచుకుంటూ. కొంచెం తేరుకున్నాక చుట్టూ చూశాను వాతావరణ క్రమయాదీ కులెవళ్ళా అని, నా బల్లె కెదురుగా జార్జెట్ పీర, ప్రేస్ జాకెట్టూ ధరించిన ఒక అమ్మాయి, కొంత సేపటికి ఆమె ప్రక్కన నువలారుగా కనబడ్డాను. నా ప్రక్కనఉన్న స్టూడెంటు కాసేపు కిటికీలోంచి ఎటు టికి, కాసేపు లోపల ఉన్న ఆ అమ్మాయివంక చూస్తున్నాడు చకచకా చూపులు మారుస్తూ.

రైలు బయలు దేరింది. విద్యార్థిగారు సిగరెట్టు వెలిగించి, పత్రిక చేతిలోకి తీసుకుని, ఎదురి నా వంక ఆదో మాదిరిగా చూసి అలవాటు ప్రకారం లోంచి ఆ అమ్మాయివంక చూడటం మొదలెట్టాడు.

అప్పటికే రాత్రి తొమ్మిది దాటడం వలన పెట్టె ఇందు మిందు నిశ్శబ్దంగా ఉంది. ఏవో అస్పష్టమైనట్టు మట్టుకు మాటలు వినబడుతున్నాయి. నేను కిటికీ లోంచి నిట్టూరవ్వలు లెక్కపెట్టడంతో విసిగి ఆ విద్యార్థిని మాట్లాడిద్దా మన్న ఆలోచన —

"ఎందాకా వెడుతున్నారండి?" అన్నా అది పెద్దవాళ్ళు నేయవలసిన ప్రశ్న అని తెలిసికూడ.

తన ధ్యానానికి భంగం కలిగినట్టుగా ఒకసారి కలవరపడి. తదుపరి తాపీగా కళ్ళజోడు తీసి తుమా తో దాన్ని తుడుచుకుంటూ "వాల్తేరు" అన్నాడు ముక్తసరిగా ముఖం తిప్పకుండానే. వెంటనే కళ్ళజోడు పెట్టుకుంటూ ఒకసారి నా వంక చూసి మళ్ళీ కళ్ళజోడు తీసి ఆ అమ్మాయిని చూడటం ప్రారంభించాడు.

ఆయన ప్రవర్తనలు నాకు ఆశ్చర్యమన్నా కొన్నిసార్లు అసహ్యం నిట్టూర్పులు తెప్పించేవి. నాకు విద్యార్థి నారాయణ మాటల్లో దింపాలన్న ఉద్దేశ్యం పెరగటం మొదలెట్టింది నాలో.

"అక్కడ ఎవరు"... అని నాకు నేను చెప్పి చేయకుండానే.

"ఆ. చెప్పు ఏదు గారన్నా" అన్నాడు తన కళ్ళజోడు తీసి నా వంక తిరుగుతూ. నాకు... తిరగా తుమాలు పెట్టి ముఖం ప్రసన్నంగా పెట్టుకుని కళ్ళజోడు పెట్టుకొని చెప్పి తన చేతులో ఎగ్గాడు.

నా కళ్ళు చూస్తుంటే నవ్వగింది కాదు.

"మీ పేరు?" అన్నాను కేవలం సంభాషణను ఎంపటం ఇష్టం లేక.

ఆయన ముఖంమీద ఒక విధ చిరునవ్వు వెలిసింది.

తాపీగా కళ్ళజోడు తీశాడు. తుమాలుతో దాన్ని మెల్లగా తుడవడం మొదలెట్టి, విస్తగా ఉన్నాడు. కొద్దిగా నవ్వి.

"వి. వి. రావు" అని నా వంక చూసి అన్నాడు.

నేను కిటికీ వైపు తిరిగి కూర్చున్నాను. ఆయన స్టేషనుకు వచ్చాడు.

రావ్ కళ్ళజోడు పెట్టుకుని మరీ ఇదివరకటి నా వంక చూసి తిరిగి ఆ అమ్మాయివంక చూస్తూ.

"యువర్ నేమ్ ప్లీజ్?" అన్నాడు.

ఆ అడిగింది ఎవరో, అన్నా తెలుసుకో కూడదు లేకపోతే పడ్డాను. చివరికి నన్నే అడుగుతున్నాడని "మీనా" అన్నాను.

"ఎక్కడి దాకా వెడుతున్నారు? అన్నాడు మళ్ళీ నన్నే అడిగి నా వంక తిరిగి.

"వాల్తేరు, పోర్టియరు" అన్నా ఆలోచించకుండా కొంచెం తెబ్బలిసి.

వి. వి. రావు నా వంక ఒకసారి చూసి మళ్ళీ తన పేరు చెప్పటంలో నిమగ్నమయిపోయాడు.

రైలు స్పీడుగా ఆగింది.

"క్రిందికెళ్ళి కాఫీ తీసుకుందాం రండి" అన్నాడు రావు. ఆమె వైపు నుంచి నా వైపునకు దృష్టి సరిచ్చి ఇటూ. ఇద్దరం దిగి కాఫీ త్రాగి మళ్ళీ వచ్చి కూర్చున్నాం.

రావు సిగరెట్ ఎక్కించాడు. కళ్ళజోడు తీసి కర్చీఫుతో ముఖం తుడుచుకున్నాడు. తరువాత కళ్ళజోడు తుడుస్తూ

"స్త్రీకి సమాన హక్కులు ఇవ్వటం గురించి మీ అభిప్రాయమేమిటి?" అన్నాడు ఆమె వంక ఒకసారి చూసి ఉత్సాహంగా.

నా కర్థమైంది ఈ ఉపన్యాసం అన్నా. రావుకు కాస్త ఇష్టమూ అదే "ఛాన్సలి" అన్నాను అతని వంక చూస్తూ.

రావు పొడవు చెప్పి చెప్పటం మొదలుపెట్టాడు. నిరుత్సాహం అతని ముఖాన కొట్టి కనబడ్డాడు. ఎదురుగా అమ్మాయి వంక ఒకసారి చూసి పేరు అడ్డేసుకుని చూస్తున్నాడు ముఖానికి.

✦ ✦ ✦ ✦

ఈ రకంగా రైలులో పరిచయమయిన వి. వి. రావు కాలేజీలో తన కింకొక మిత్రుడు లేనందువలన, నే నతనికి సీనియరు నవటంవలన నాపేంట తిరుగు తూండేవాడు తరచు. కొంతమందికి సీనియరుతో తిరుగుతూండటం ఒక గొప్ప సరదా.

అమర్నాథు బస్ ఎక్కబోతున్న శశిరేఖను చూస్తూ, నే నేమీ మాట్లాడలేదు. శశిరేఖ పియ్యూరంగా సిల్కుపంచను చేత్తో పట్టుకొని బస్ ఎక్కుతోంది. శశిరేఖ చాలా బాగుంటుంది.

"మీరిగారూ! నా అన్నంతా రాసిచ్చేస్తాను శశిరేఖ కనక నన్ను పెళ్ళి చేసుకుంటానంటే" అన్నాడు వెళ్ళిపోతున్న బస్‌కేసి చూస్తూ. నాకు అతని మాటలకు లక్ష్యం పెరిగింది. బుద్ధి చెబుదామనుకున్నా. కాని ఎత్తులను కలిగి ఉండాలంటే వారి నెప్పుడూ జడ్జి చెయకూడదన్నమాట జ్ఞాపకానికొచ్చి ఏమీ అనలేదు.

మధ్యాహ్నం ఇంటర్వెల్‌లో హడావుడిగా వచ్చి నన్ను కాంటీనుకు రమ్మన్నాడు. సరేనని బయలుదేరా. బహుశా నేను తప్ప ఇంకొకడు కనబడడమనుకుంటూ తన గోడు వినిపించేయడు.

"శశిరేఖకు ఒక లెటరు రాయా లనుకుంటున్నా నన్నాడు. ఒక పెద్ద విర్యయానికి వచ్చినవాడిలా ముఖంపెట్టి.

"రాసి చూడండి" అన్నా నిర్లిప్తంగా.

"మీరు నన్ను సరిగా ఎస్కేపీ చేయటంలేదు" అన్నాడు అక్కడికి తనొక పెద్ద ఘనకార్యం చేయబోతున్నవాడిలా.

నే నేమీ మాట్లాడ లేదు.

తిరిగి వచ్చేస్తుంటే శశిరేఖ ఎదురుగా వస్తోంది. పరుగుపరుగు వచ్చి పి. పి. రావు ఆగ్గ గాచి వాళ్ళు జాలిపడింది. నవ్వుకున్నది. మెడకు తిరిగి పోయారు. అదంతా పోజుకి అతిగాలు కాబోలు! శశిరేఖ మామక్కనుండి పోతూ మామంక యూ నిన్నది మెత్తగా, అందంగా ఒక్కసారి కోటి పళ్ళు బయటం పడేట్లు దాంతోటి వి. పి. రావు చిత్తయి పోయాడు.

"నాకాను. సమాధానంకూడా వచ్చింది. చాలా సుముఖంగా ఉంది. ఆమెకు కూడా మేనంటే ఇష్ట మున్నట్టే కనబడింది దా ఉత్తరంలో" అన్నాడు లేని ఉత్సాహంతో.

కొస్తున్నాడని కనిపెట్టాను. "పార్టీ ఎప్పుడు?" అన్నా కొంచెం మూడ్‌లోకి నొప్పిద్దామని.

పాపం! అమాయకుడు. బోలెడు సిగ్గుపడి పోయాడు.

"పెండ్లి" అంటూ సిగ్గు పొంకలోశాడు. మళ్ళీ ఒక అయిదు నిమిషాలదాక పాపం కోలుకోలేదు మానసికం.

"అట్లాగా!" అన్నాడు ఈ ఆనంద సమయంలో ఆ మాట ఎందుకన్నట్లుగా ముఖంపెట్టి.

* * *

నా మారేజి అనుకున్నట్లే శలవుల్లో అయిపోయింది. సతీసమేతంగా వాళ్ళేరు వచ్చేశాడు.

ఒకరోజున ఇద్దరం కలసి సినిమాకు వెళుతున్నాం. దారిలో ఎదురుపడ్డాడు పి. పి. రావు. పాపం కొంచెం చిక్కినట్లున్నాడు.

మమ్మల్ని చూచి షాక్ లిఫ్టుల్లో నిలబడి పోయాడు. ముఖం పాపం తెల్లబడి పోయి బోలెడు జ్వరపడినవాడిలా అయింది.



"స్త్రీకి సమాన హక్కులు ఇవ్వటం గురించి మీ అభిప్రాయ మేమిటి?" అన్నాడతడు

"నేను చెప్పలేదండీ మూర్తిగారూ! శశి నన్నులవ్ చే[illegible]! ఏమయితే అయింది శం రోజే తెలుపు లాసేసి శశి [illegible] చేసేసుకోవాలి" అన్నాడు మహానందంతో. ఆవేశంగా కళ్ళతోడు గబగబ తుడిచేస్తూ.

"సరే ఫ్రై చేయండి" అన్నా వచ్చే నవ్వాపు కుంటూ.

తరువాత అయిదారు రోజులు నా కతను కనబడ లేదు.

ఒకరోజు థ్రెడ్‌బరీకి వెళుతున్నా. ఎదురుపడ్డాడు. మనిషి, ఏమంత హుషారుగా లేదు. నన్ను చూసి లేని నవ్వు ఒకటి తెచ్చుకున్నాడు ముఖంమీదికి.

"ఏమయిందిరా" అనడిగా యథాలాపంగా.

ఒకవారం గడిచింది. నాన్నగారు దగ్గరనుంచి ఉత్తరం వస్తే ఇంటి కొకసారి వెళ్ళాను. ఏదో పెళ్ళి విషయం. ఆడిగితే సరేనని చెప్పి వచ్చేశాను.

నేను రూముకు వెళ్ళేసరికి నాకోసం ఎదురు చూస్తున్నాడు పి. పి. రావు. నన్ను చూసి ఒక్కసారి ఎగిరి గంతేసి నన్ను కౌగలించుకున్నంత పనిచేశాడు

"శశి నాకు ఉత్తరం రాసిందండోయ్. నేనంటే శశికి ఎంతో 'ఎఫెక్షన్'..." అంటూ ఉత్తరంలో సగ్గీ ఏకరువుపెట్టాడు. తరువాత నాకు గ్రాండ్ పార్టీ ఇచ్చుకున్నాడు. పాపం! అమాయకు డనిపిం చింది నాకు.

మాటల సందర్భంలో శలవుల్లో నాకు మారేజి అవుతుందని చెప్పా.

"అట్లా నిలబడి పోయారేం రావుగారు! ఈయన మాబావ మూర్తి" అని పరిచయ దోరణిలో అంటూ విరగబడి నవ్వసాగిందామె. ఇంకేముంది పి. పి. రావ్ పాపం! "ఆ! అ....." అంటూ మొదలెట్టాడు. నోరు తెరిచేసి అరిగిన రికార్డులా.

"ఈమె మిసెస్ శశిరేఖా మూర్తి" అన్నామా శశిని రావుకు పరిచయం చేస్తూ.

పాపం! రావు ముఖంలో నెత్తురుచుక్క లేదు.

"రండి మా మేరేజిపార్టీ పుచ్చుకుందురుగాని" అన్నాను.

"మంచివిళ్ళు" అన్నాడు నీరసంగా పి. పి. రావు పక్కనున్న గోడకానుకుంటూ. ◆